www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 30 ఆగస్టు 2023 5 తూర్పుగోదావరి



'ప్రభుత్వ' భూములకు సరిహద్దులు నిర్ణయించాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని ప్రభుత్వ సంస్థల యొక్క భూములకు సంబంధించి సరిహద్దులు నిర్ణయించాలని కమిషనర్ కె.దినేష్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం పట్టణ ప్రణాళికా విభాగం అధికారులతో సమీక్ష సమావేశము నిర్వహించారు. ఎనిమిది టౌన్ ప్లానింగ్ సర్వేయర్లు 8 బందాలను నియమించి ఈ కార్యక్రమము నిర్వహించనున్నారు. నగర సర్వే రికార్డు మొత్తము నవీకరణ చేయాలని అన్నారు. మోరంపూడి రోడ్డు మరియు తూర్పు రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని అన్నారు. నగరంలో అన్ని కట్టడాలను పరిశీలించి అక్రమ కట్టడములు ఉన్న యెడల వాటిపై చట్ట ప్రకారము చర్య తీసుకోవాలని ఆదేశించారు. సమావేశములో సిటీ ప్లానర్ జివిఎస్ఎన్.మూర్తి, డిప్యూటీ సిటీ ప్లానర్ వైవిటి.చంద్రశేఖర్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు వరహాల బాబు, అనితా జోలీ మరియు యితర అధికారులు పాల్గొన్నారు.

విజృంభిస్తున్న దోమలు

‣ అలక్ష్యం చేస్తే తీవ్ర అనారోగ్యమే

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో దోమలు విజృంభిస్తున్నాయి. పగలు,రాత్రి అనే తేడా లేకుండా దాడి చేస్తున్నాయి. దీంతో జ్వర పీడితు సంఖ్య రోజు రోజుకీ అధికమవుతోంది.ప్రాణాంతక మలేరియా, డెంగీ, చికున్ గున్యా వంటి వ్యాధులు కలగజేసే దోమలకు జిల్లా నిలయంగా మారుతోంది. దోమ.. చిన్నదయినా మనిషి ప్రాణం తీస్తోంది. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రాణాంతక వ్యాధులకు గురికావాల్సిందే. మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా వంటి వ్యాధులు కలగజేసే దోమల నియంత్రణకు అవగాహన తప్పనిసరి. జిల్లాలో మలేరియా కేసులు 2020లో 9, 2021లో 3, 2022లో 2, 2023 లో 4 మలేరియా కేసులు నమోదైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. డెంగీ కేసులు 2020లో 11, 2021లో 199 కేసులు ,2022లో 226 కేసులు, 2023 లో ఇంతవరకు 33 చొప్పున నమోదైనట్లు తెలుస్తోంది. అయితే క్షేత్రస్థాయిలో ఈ సంఖ్యకు పొంతన లేదనే విమర్శలు సైతం విన్పిస్తున్నాయి. వర్షాకాలం మొదలైందంటే పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా జ్వర పీడితుల సంఖ్య క్రమ క్రమంగా పెరుగుతోంది. ప్రజారోగ్యం దెబ్బతినటంతో పాటు ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రులలోవసూలు చేసే ఫీజులకు ఆర్థికంగానూ ఇబ్బందులు పడుతున్నారు.

దోమల్లో వేల రకాలు..

ప్రకతిపరంగా 3700 రకాల దోమలు ఉండగా ఇందులో ప్రమాదకర వ్యాధులు కలిగించేవి మాత్రం 100 రకాలేనని ప్రపంచ ఆరోగ్యసంస్థ వెల్లడిస్తోంది. అయితే అటువంటి ప్రాణాంతక దోమల నివారణలో ప్రభుత్వం వైఫల్యం చెందుతోంది. ప్రత్యేకించి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో దోమల నివారణ ఒక సవాలుగా మారుతోంది. పంచాయతీలలో నిధులు లేకపోవటంతో పారిశుధ్య చర్యలు చేపట్టలేమని సర్పంచ్‌లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు నిధులు విడుదల చేసినా రాష్ట్ర ప్రభుత్వం లాగేసుకోవటంపై సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో దోమల నివారణ చేపట్టలేమని చేతు లెత్తేస్తున్నారు. ఇదిలా ఉంటే వైద్య ఆరోగ్య శాఖ ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే ఫ్రైడే కార్యక్రమాలు గ్రామాలలో మొక్కుబడిగా సాగుతున్నాయి. లార్వా దశలోనే దోమలను నివారించాలని వైద్యాధికారులు చేస్తున్న ప్రచారానికి నిధుల లేమివల్ల సక్రమంగా జరగటం లేదు. వైద్య ఆరోగ్యశాఖకు కూడా అవసరమైన నిధులు విడుదల చేయకపోవటంతో దోమలనివారణకు ఆటంకం ఏర్పడు తోంది.



ప్రజలపై రూ.కోట్లలో భారం

దోమల నివారణలో ప్రజలపై ఆర్థిక భారం తప్పడం లేదు. దోమల నుంచి ఉపశమనం పొందేందుకు ప్రతి కుటుంబం రోజుకు రూ.2 ఖర్చు చేస్తోంది. జిల్లావ్యాప్తంగా లక్షల సంఖ్యలో కుటుంబాలు ఉన్నాయి. దీంతో ప్రతి ఏటా రూ.కోట్లలో ఖర్చు తప్పటంలేదు. ఆగస్టు నుంచి జనవరి వరకు దోమలు ఉత్పత్తి ఎక్కువగా ఉండటంతో ఈ ఆరు నెలల్లో ప్రజలు చేసే ఖర్చు సుమారు రూ. 25 కోట్లు వెచ్చిస్తున్నారని ఓ అంచనా. రాజమహేంద్రవరం కార్పొరేషన్‌తో పాటు కొవ్వూరు, నిడదవోలు తదితర మున్సిపాలిటీలు సైతం పటిష్ట చర్యలు తీసుకోక పోవటంతో పట్టణాలలోనూ దోమలు ప్రమాదకరంగా మారుతున్నాయి. గ్రామాల్లోనూ పారిశుధ్య పరిస్థితి అధ్వానంగా ఉండడంతో మురికి కాలువలు, గుంతలు, నీటి నిల్వ కేంద్రాలు దోమల ఉత్పత్తికి నిలయాలుగా మారుతున్నాయి. వర్షాకాలం ప్రారంభానికి ముందే కాలువల నిర్మాణాలు, పరిశుభ్రత చేపట్టాల్సి ఉన్నా ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టడంలేదు. నిధు లేమి ప్రధాన కారణమని చెబుతున్నారు.

దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం

దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి వారం ఫ్రైడే, డ్రైడేగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో అవగాహన కల్పిస్తున్నాము. జిల్లా వ్యాప్తంగా నీటి గుంటలను గుర్తించి వాటిలో లక్ష 'గంబూషియా' చేపలను విడిచిపెట్టాము. దీంతో లార్వా దశలోనే నియంత్రిస్తున్నాము. అదే విధంగా ప్రతి ఒక్కరూ ఇంటి లోపల, బయట నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలి. రోజు విడిచి రోజు జ్వరం, వణుకుతో కూడిన జ్వరం, చెమటలు పట్టండం, తలనొప్పి, ఒంటి నొప్పు లు, వాంతులు తదితర లక్షణాలు ఉంటే సమీపలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులను సంప్రదించాలి. జిల్లాలోని అన్ని అరోగ్య కేంద్రాలలో వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి.

-కె.వెంకటేశ్వరరావు, జిల్లా వైద్యాధికారి



డిసిఎల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

డిసిఎల్‌ను సస్పెండ్ చేయాలి

- రాజమండ్రి పేపర్‌మిల్లు గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు తక్షణమే నిర్వహించాలి
- కాకినాడ డిసిఎల్ కార్యాలయం ఎదుట కార్మిక సంఘాల ధర్నా

ప్రజాశక్తి - కాకినాడ

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ఆంధ్రాపేపర్ లిమిటెడ్‌లో గుర్తింపు సంఘం ఎన్నికలను తక్షణం నిర్వహించాలని, యాజమాన్య అనుకూల వైఖరి అవలంభిస్తున్న డిసిఎల్‌ను సస్పెండ్ చేయాలని పేపర్‌మిల్లులోని 8 కార్మిక సంఘాల నాయకులు, కేంద్ర కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కాకినాడ డిసిఎల్ కార్యాలయం వారు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడారు. ఆంధ్రా పేపర్ మిల్‌లో గుర్తింపు సంఘం ఎన్నికలు దాదాపు నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇటీవల 2023 మార్చి నుంచి తిరిగి ఎన్నికల ప్రక్రియను ప్రారంభించారన్నారు. కాని యాజమాన్యం హైకోర్టుకు వెళ్లిందనే సాకు చెప్పి ఎలాంటి రాతపూర్వక ఆదేశాలు లేకుండానే (మే 11నాటికి) కాకినాడ డిసిఎల్ లక్ష్మీనరసయ్య ఎన్నికల ప్రక్రియ అర్థాంతరంగా నిలిపేశారన్నారు. సెక్షన్ 9ఎ ట్రేడ్ యూనియన్ యాక్ట్ ప్రకారం యూనియన్ల సభ్యత్వ తనిఖీ చేసిన డిసిఎల్ విజయవాడలోని లేబర్ కమిషనర్‌కు రాతపూర్వకంగా నివేదిక ఇచ్చారన్నారు. ఈ నివేదిక చట్టబద్ధంగా లేదని, చట్టవ్యతిరేకమైన పద్ధతులు అవలంభించారని స్వయంగా కార్మికశాఖ కమిషనర్ పేర్కొన్నారన్నారు. ఇదే సందర్భంలో ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి రాజమండ్రి పేపర్ మిల్లులో గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిసిఎల్‌ను ఆదేశాలు వచ్చినట్టు తెలిసిందన్నారు. దాదాపు నెలరోజులు పైబడినా ఎన్నికల ప్రక్రియకు ఎలాంటి చర్యలు చేపట్టకుండా పరిశ్రమలో యాజమాన్యానికి, వారి అనుకూల సంఘాలకు లాభం చేకూర్చే పద్దతిలో డిసిఎల్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎన్నికలు ఆలస్యం కావడంతో వేతన ఒప్పందం కూడా ఆలస్యమైందన్నారు. కాకినాడ డిసిఎల్ వైఖరి పరిశ్రమలో కార్మికుల్లో తీవ్ర అశాంతికి, అలజడికి కారణమవుతోందన్నారు. తక్షణమే డిప్యూటీ కమిషనర్ స్పందించి డిసిఎల్‌ను సస్పెండ్ చేయాలన్నారు. ఆ స్థానంలో మరొక సీనియర్ అధికారికి ఆ బాధ్యతలు అప్పగించి పేపర్ మిల్‌లో గుర్తింపు సంఘం ఎన్నికలు తక్షణమే నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తూర్పు గోదావరిజిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్, సిపిఐ రాష్ట్ర నాయకులు తాటిపాక మధు, ఎస్ వెంకటేశ్వరరావు, చక్రధర్, ఎఐటియుసి నాయకులు ఎ.సత్యనారాయణ, ఎం.కృష్ణ, జిఎ.రామారావు, కె.రామకృష్ణ, స్టాఫ్ అండ్ వర్కుమెన్ వెల్ఫేర్ నాయకులు డి.సత్యనారాయణ ఎం.శేఖర్, ఎం.వేణు, ఆర్.సత్యనారాయణ, వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ నాయకులు పి.రామకృష్ణ, శ్రీనివాస రెడ్డి, చైతన్య కార్మిక సంఘం నాయకులు ఎల్.అప్పారావు, ప్రసాద్, కాకినాడ కేంద్ర కార్మిక సంఘాల నుంచి సిఐటియు కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, జిల్లా కోశాధికారి మలకా రమణ, నగర ఉపాధ్యక్షులు మెడిశెట్టి వెంకటరమణ, ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిఎస్.నారాయణ, తోకల ప్రసాద్, సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి బోడకొండ, ఐఎన్‌టి యుసి జిల్లా అధ్యక్షులు తాళ్లూరి రాజు, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు గదుల సాయిబాబు, ఎఐసిసిటియు నాయకులు నరసరాజు, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

30 నుంచి సిపిఎం ఆధ్వర్యంలో సమరభేరి

ప్రజాశక్తి-కొవ్వూరురూరల్

అధిక ధరలు, నిరుద్యోగం, విద్యుత్ బారాలతో ప్రజలను దోచుకు తింటున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 30వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమరభరి పేరుతో ఆందోళన కార్యక్రమం చేపడుతున్నట్లు సిపిఎం సిపిఎం తూర్పుగోదావరి జిల్లా కమిటీ సభ్యులు ఎం. సుందర్ బాబు తెలిపారు మంగళవారం ఈ సందర్భంగా డిమాండ్లతో కూడిన పోస్టర్ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా సుందరబాబు మాట్లాడుతూ బారాలకు వ్యతిరేకంగా 30వ తేదీ నుండి నాలుగో తేదీ వరకు కేంద్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా అంతటా 30, 31 తేదీల్లో ప్రచారం సంతకాల సేకరణ ఒకటో తేదీన సచివాలయలలో అర్జీలు అందిస్తామని, నాలుగో తేదీన అన్ని మండల కార్యాలయాల వద్ద ధర్నాలు చేపడతామన్నారు. కేంద్రం విధిస్తున్న షరతులకు రాష్ట్ర ప్రభుత్వం అప్పుల కోసం ఇష్టం వచ్చినట్లు ప్రజానీకం పై భారాలను మోపుతుందని తీవ్రంగా విమర్శించారు విద్యుత్ చార్జీల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్యాయంగా వ్యవహరిస్తుందన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

పోస్టర్ ఆవిష్కరణలో గుమ్మాపు దానియేలు, గారపాటి ప్రసన్న కష్ణ, గారపాటి వెంకట సుబ్బారావు, ఎస్.భగత్, వల్లేపల్లి నరసింహమూర్తి తదితర నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

ప్రజాశక్తి-సీతానగరం

సీతానగరం పువ్వాడ సత్యమాంభ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంఇఓ స్వామి నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ధ్యాన్ చంద్ చిత్రపటాన్ని పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా హాకీ చక్రవర్తి మేజర్ ధ్యాన్ చంద్ కీర్తిని కొనియాడారు. పీడీగా పనిచేసి, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులుగా వచ్చిన ఎం. వీరభద్రరావుని, పీడీ సింహాద్రిని సన్మానించారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఆటలు పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో కె.సతీష్ బాబు, పీడీలు వీరబాబు, ఎడివి.ప్రసాద్, సుబ్రహ్మణ్యం, శ్రీలక్ష్మి, మల్లిఖార్జునరావు, శంకర్‌రావు, ఉపాధ్యాయులు రాజేష్, సూర్య కుమారి, సరళ, విశాలాక్షి, బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు. **రాజమహేంద్రవరం** ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని ఆగస్టు 29న జరిపే జాతీయ క్రీడా దినోత్సవంలో భాగంగా రాజమహేంద్రవరం తపాలా డివిజన్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించినట్టు సూపరింటెండెంట్ పి. కోమల్ కుమార్ తెలిపారు హెడ్ పోస్ట్ ఆఫీస్ మరియు రామచంద్రపురం హెడ్‌పోస్ట్ ఆఫీసుల పరిధిలో వివిధ క్రీడల్లో మహిళ మరియు పురుష ఉద్యోగులకు పోటీలు నిర్వహించినట్టు తెలియజేశారు. పోటీలలో విజేతలకు మంగళవారం తపాలా సూపరింటెండెంట్ కార్యాలయంలో బహుమతులు అందజేశారు.

లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల అందజేత

ప్రజాశక్తి-నిడదవోలు



పట్టాలు అందజేస్తున్న ఎంఎల్‌ఎ శ్రీనివాసనాయుడు

పట్టణం రోటరీ క్లబ్ నందు నవ రత్నాలు పేదలందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా నిడదవోలు పట్టణంలో మంజూరైన 95 ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు ఎంఎల్‌ఎ జి.శ్రీనివాస నాయుడు మంగళవారం అందజేశారు. అనంతరం లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూ ఇళ్లు నిర్మించుకునేందుకు అనుకూలంగా జగనన్న కాలనీ లేఔట్‌ను మట్టితో మెరక చేయిస్తామన్నారు. లబ్దిదారులకు కేటాయించిన స్థలాలకు నెంబరింగ్ వేయించి అప్పగిస్తామన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం తరపున మంజారయ్యే సిమెంట్, ఇసుక, ఐరన్ అందించేందుకు అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. జగనన్న ప్రభుత్వంలో పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడమే కాకుండా, వారి ఇళ్ల నిర్మాణం పూర్తయ్యే వరకు అండగా ఉంటామన్నారు. మున్సిపల్ ఛైర్మన్,వైస్ ఛైర్మన్లు పట్టణ కౌన్సిలర్స్ మరియు పట్టణ జెసిఎస్ ఇంచార్జ్, సచివాలయం కన్వీనర్లు, మున్సిపల్ కమిషనర్, హౌసింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-చాగల్లు



ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి తానేటి వనిత

అర్హులందరికీ 100 శాతం సంక్షేమ పథ కాలు అందుతున్నాయని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. గడప..గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 129వ రోజు చాగల్లులో ఆమె మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి పనులు, అమలు చేస్తున్న పథకాలను ఆమె వివరించారు. సచివాలయం-1 పరిధిలోని 16, 17, 18 వార్డుల్లో ఇంటింటికి వెళ్లి గడపగడపకూ తిరుగుతూ స్థానికులతో మాట్లాడారు. ఎక్కువమంది డ్రైనేజీ సమస్యలు విద్యుత్ స్తంభాలు రోడ్లు లాంటి సమస్యలను రేషన్ కార్డుల కొరకు పెన్షన్ల కొరకు ఆమె దష్టికి తీసుకురాగా వెంటనే అధికారులకు వారి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు ఫిర్యాదుచేస్తున్న బొడ్డు వెంకట రమణ చౌదరి, టిడిపి నాయకులు

ఇసుక అక్రమ తవ్వకాలపై ఫిర్యాదు

ప్రజాశక్తి-రాజానగరం సీతానగరం

వైసిపి పాలనలో ఇసుక అక్రమ తవ్వకాలు పై టిడిపి అధినేత చంద్రబాబు పిలుపు మేరకు రాజానగరం టిడిపి ఇన్చార్జి బొడ్డు వెంకట రమణ చౌదరి ఆధ్వర్యంలో మంగళవారం ఇసుక సత్యాగ్రహం కార్యక్రమం నిర్వహించారు. సత్యాగ్రహంలో అక్రమ ఇసుక రవాణా, తవ్వకాలు పై తహశీల్దార్ సత్యనారాయణ రాజుకి, ఎస్ఐ చిరంజీవికి ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు సంజీవ్, జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షుడు అడపా వీరబాబు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కానవరంలో 'మహాశక్తి' కార్యక్రమం

రాజానగరం టిడిపి ప్రభుత్వంతో మహిళలకు రక్షణ, యువతకు భవిష్యత్తు ఉంటుంది అని రాజానగరం నియోజకవర్గం టిడిపి ఇన్ చార్జ్, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. మండలంలో కానవరంలో బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి మహాశక్తి కరపత్రాలు పంపిణీ చేసి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు కందుల బాబురాయుడు, రామిశెట్టి రాంబాబు, మాజీ జెడ్పిటిసి కొల్లం రత్నం తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులకు నాణ్యమైన సేవలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

పౌరసరఫరాల శాఖలో అవినీతి లేకుండా ప్రజలకు, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని పౌర సరఫరా శాఖ మంత్రి డా.కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఆయన ఆర్ అండ్ బి అతిథి గహంలో విలేకరులతో మాట్లాడుతూ పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ కల్తీ లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. పౌర సరఫరాలు, ఇతర సమన్వయ శాఖలను ఏకతాటిపైకి తీసుకుని రావడం ద్వారా వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. వంట నూనెల్లో కూడా కల్తీ, బరువు లోటు పాట్లు లేకుండా చర్యలు చేపట్టామన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా బియ్యం రేషన్ కార్డు దారులకు పోర్టిఫైడ్ బియ్యం అందచేస్తున్నామన్నారు. భారతదేశంలోనే జిడిపిలో మన రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉంది.

ప్రజాసమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం వారి ఆదేశానుసారం మంగళ వారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ స్థాన ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ గంధం సునీత రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్ల తో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ గంధం సునీత ప్రతీ జిల్లాలోనూ కనీసం ఒక గ్రామాన్ని గుర్తించి ఆ గ్రామాంలో సంబంధిత అధికారుల సహకారంతో వివిధ వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించి తద్వారా ఆ గ్రామాన్ని పూర్తిగా ఫిర్యాదు రహిత మరియు వ్యాజ్య రహితమైన ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ మేరకు రెవెన్యూ, పోలీసు, కార్మిక, తదితర శాఖలు సమన్వయంగా కృషి చేయాలన్నారు. ఇందు కోసం చేపట్టిన కార్యాచరణల నివేదికను జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు సమర్పిం చాలని ఆదేశించారు. ఈ క్రమంలో వారికి సహకరించేందుకు న్యాయవాదులను, పారా లీగల్ వాలంటీర్లను నియమించామని వారి పూర్తి సహకారం అధికారులకు ఉంటుందన్నారు.

'మాంటిస్సోరీ'లో ఓనం వేడుకలు

ప్రజాశక్తి-తాళ్లపూడి

కేరళలో జరుపుకుం ముఖ్యమైన పండుగ ఓనమ్ అని తాళ్లపూడిలోని మాంటిస్సోరి ఇంగ్లిష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ వివి.అనీష్ అన్నారు. మంగళవారం ఓనమ్ పండుగ ను పురస్కరించుకుని తాళ్లపూడిలోని పాఠశాల వద్ద ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. పాఠశాల ఆట స్థలం వద్ద రంగవల్లులు వేసారు ఈ సందర్భంగా పాఠశాలల్లోనే ఉపాధ్యాయ బృందం ఒకే రకమైన సాంప్రదాయ దుస్తులు ధరించారు. కేరళ సాంప్రదాయ పాటలు ఆలపించి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందంగా పండుగ జరుపుకున్నారు.



వేడుకల్లో పాల్గొన్న అనీష్ తదితరులు

కార్టూ'నిజం'



ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

ప్రజాశక్తి-యంత్రాంగం

తూర్పుగోదావరి జిల్లాలో తెలుగుభాషా దినోత్సవాన్ని, వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు.

రాజమహేంద్రవరం వ్యవహారిక భాషోద్యమ నాయకుని గిడుగు రామ్మూర్తి కీర్తిని పొందారని రాజమహేంద్రవరం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఎం.తిరుమల దాస్ అన్నారు. స్థానిక మున్సిపల్ కాలనీలో గల బిఇం ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో ఈ ఉదయం తెలుగు భాషా దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయిని మనోజ్ఞ ఏర్పాటు చేసిన తెలుగు బోధనోపకరణాల ప్రదర్శన ను ఆయన తిలకించారు. విద్యార్థులకు ఎంతో ఉపయుక్తం అని అభినందించారు. పాఠశాల రికార్డులు పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి.శారద, ఉపాధ్యాయులు బి. చిట్టిబాబు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రావు సాహెబ్ కళాప్రపూర్ణ బిరుదాంకితుడైన గిడుగు రామమూర్తి గారి జయంతి సందర్భముగా నగరపాలక సంస్థలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో కమిషనరు కె.దినేష్ , అదనపు కమిషనరు పి.యం సత్యవేణి, అమత్ డిప్యూటి డైరెక్టర్ రామారావు తదితర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ, సీతంపేట గ్రంథాలయం రాజమహేంద్రవరం నందు తెలుగు భాష దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది.. సీనియర్ పాఠ కుడు ఎ.కష్ణ శర్మ ప్రసంగించారు. అచ్చతెలుగు వెలుగు గిడుగు అని జిల్లా విద్యా శాఖాధికారి ఎస్.అబ్రహాం అన్నారు.స్థానిక కోటగుమ్మం వద్ద గల జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయం లో నేడు తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు.గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో ఎడిలు వెంకటరాజు,ఛాయా దేవి, జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తూర్పుగోదావరి జిల్లా అభ్యుదయ రచయితల సంఘం, రాజమహేంద్రి మహిళ డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో రాజమహేంద్రి మహిళా డిగ్రీ కళాశాలలో డాక్టర్ కర్రి రామారెడ్డి అధ్యక్షతన గిడుగు రామమూర్తి జయంతి, తెలుగు భాషా దినోత్సవం జరిగింది. జిల్లా అభ్యుదయ రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ కర్రి రామారెడ్డి, ముఖ్య అతిథిగా రాజమహేంద్రి మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ టికే.విశ్వేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు భాష దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవ కుమారి, డాక్టర్ టి. జయప్రద తదితరులు పాల్గొన్నారు. రుడా కార్యాలయంలో గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి రుడా వైస్-ఛైర్ పర్సన్ బి.బాల స్వామి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. **రాజానగరం** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు, సంస్కత అకాడమీ ఆధ్వర్యంలో హంస పురస్కారాలు-2023 కార్యక్రమం అకాడమీ ఛైర్ పర్సన్ డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతి ఆధ్వర్యంలో నన్నయ్య యూనివర్సిటీ సెమినార్ హాల్ లో నిర్వహించారు. దానికి ముఖ్య అతిథులుగా పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ఎంపీ మార్గాని భరత్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వీసీ ఆచార్య కె.పద్మరాజు అధ్యక్షతన సభ నిర్వహించారు. **పెరవలి** గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవాన్ని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయం రాజమహేంద్రవరం నందు జిల్లా రెవిన్యూ అధికారి జి. నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమం లో పెరవలి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి గుర్తింప బడిన సీనియర్ అసిస్టెంట్ అరిగెల వేణు గోపాలరావు,ను ఘనంగా సన్మానించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలుగు భాషా పండితులు వి.వి. ఆర్. యస్. యస్. శర్మ(జిల్లా పరిషత్ హై స్కూల్ కానూరు), వి. వెంకట రామణ(జిల్లా పరిషత్ హై స్కూల్ ముక్కామల)లను ఎంపిపి కె. సీతా రామ ప్రసాద్ ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో ఎంపిడిఒ డి.దామోదరరావు, మండల విద్యాధికారి: బి.స్వరూప్ తదితరులు పాల్గొన్నారు. **చాగల్లు** చంద్రవరం శాఖగ్రంథాలయం నందు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గిడుగు వెంకట రామ్మూర్తి జయంతిని నిర్వహించారు. **కొవ్వూరు రూరల్** కొవ్వూరు ఎబిఎన్. కళాశాల, ఆర్‌డిఒ కార్యాలయం లో గిడుగు వెంకట రామ మూర్తి 160వ జయంతి వేడుక లను తెలుగు భాషా దినోత్సవం పేరిట ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కొవ్వూరు ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు, శతావధాని తాతా సందీప్ శర్మ, సంస్కత పాఠశాల అధ్యాపకులు, గోవర్ధ న శ్రీనివాస్, అధ్యాపకులు, వై.రమేష్, తదితరులు పాల్గొన్నా రు. **ఉండ్రాజవరం** తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఉండ్రాజవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. **గోపాలపురం** ఎంపిడిఒ జరిగిన కార్యాలయంలో గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి పూలమాలలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక గ్రంథాలయంలో లైబ్రేరియన్ వెజ్జు సత్యనారాయణ తెలుగు వాడుక భాష దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.



రాజమహేంద్రదరంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న డివైఇఒ తిరుమలదాస్

వైసిపి జిల్లా ఉపాధ్యక్షునికి సన్మానం

ప్రజాశక్తి-చాగల్లు

వైసిపి తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షునిగా గంద్రోతు సురేంద్ర ఎన్నికైనందుకు ఆయనను ఆ పార్టీ మండల నాయకులు మంగళవారం సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

అరువు ఇవ్వలేదని దాడి

ప్రజాశక్తి - రౌతులపూడి

అరువుకు కిరాణా సరుకులు ఇవ్వలేదనే కారణంతో వ్యక్తి దాడి చేశాడు. ఈ ఘటన గిడజాంలో మంగళవారం చోటు చేసుకుంది. గిడజాం గ్రామానికి చెందిన చెక్క వెంకటేశ్వరరావు కిరాణాషాపు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన జల్లు చిట్టిబాబు మంగళవారం కిరాణాషాపుకు వెళ్లాడు. కిరాణా సామాన్లు అరువు అడగగా వెంకటేశ్వరరావు తిరస్కరించాడు. దీంతో ఆగ్రహంతో చిట్టిబాబు అతనిపై దాడికి దిగారు. వెంకటేశ్వరరావు తలకు రక్తపు గాయాలయ్యాయని ఎస్ఐ అబ్దుల్ నబీ తెలిపారు. వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

గాయపడిన వృద్ధురాలి మృతి

ప్రజాశక్తి - చాగల్లు

బైకు అదుపుతప్పి కింద పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధురాలు పరిస్థితి విషమించడంతో సోమవారం రాత్రి మృతి చెందిందని చాగల్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం కొవ్వూరు మండలం పంగిడి గ్రామానికి చెందిన ఎం గంగమ్మ(60) ఈనెల 25న బంధువు వెంకట్రత్నం తో కలిసి నిడదవోలు దేవాలయానికి వెళ్లింది. చాగల్లు మండలం ఎస్.ముప్పవరం గ్రామానికి వచ్చేసరికి వెనక కూర్చున్న గంగమ్మ ప్రమాదవశాత్తు కింద పడిపోయింది. తలకు బలమైన గాయమైంది. వెంటనే ఆమెను నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండటంతో తరువాత కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో గంగమ్మ మృతి చెందింది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎఎస్ఐ హుస్సేన్ తెలిపారు

ఇళ్ల స్థలాల సమస్యలపై కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - పెద్దాపురం

ఏటిపట్టు లోని 11 గ్రామాల ప్రజల ఇళ్ల స్థలాల సమస్యలపై కరపత్రాన్ని మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం నాయకులు ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పెద్దాపురం నియోజకవర్గం పర్యటనకు వస్తున్న సందర్భంలో హడావుడిగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టే అధికారులకు ఏటిపట్టు 11 గ్రామాల పేదల ఇళ్ల సమస్యలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఈ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆయా గ్రామాల ప్రజలకు అందుబాటులో ఇళ్ల స్థలాలను ఇచ్చిన అధికారులు ఈ 11 గ్రామాల ప్రజలకు మాత్రం 15 కిలోమీటర్ల దూరంలో రాళ్లు, రప్పలతో ఉన్న ప్రాంతంలో ఇళ్ల స్థలాల కేటాయించడం అన్యాయం అన్నారు. దూర ప్రాంతంలో ఇచ్చిన స్థలాల వద్దకు వెళ్లలేక, వాటిని వద్దనలేక లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారన్నారు. పట్టాలు ఇచ్చి 3 సంవత్సరాలు గడిచినా నేటికీ లబ్ధిదారులను అక్కడకు ఎందుకు పంపించలేకపోయారో అధికారులు సమాధానం చెప్పాలన్నారు. ఏ గ్రామంలో లబ్ధిదారులకు ఆ గ్రామ పరిధిలోనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శి కేదారి నాగు, నాయకులు పాపేశ్వరరావు, సిరపరపు శ్రీనివాస్, జి.సత్తిబాబు, జి.వీరబాబు, డి.క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

లక్ష్య సాధనకు కృషి చేయాలి

ఆదిత్య వైస్ చైర్మన్ సతీష్‌రెడ్డి

ప్రజాశక్తి - గండేపల్లి

లక్ష్య సాధనకు విద్యార్థులు కృషి చేయాలని, లక్ష్యసాధనలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు కావాల్సిన సామర్థ్యాన్ని తాము అందిస్తామని ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ సతీష్‌రెడ్డి అన్నారు. సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల 2023-24 విద్యాసంవత్సరం బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులను ప్రారంభించిన సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంజినీరింగ్ విద్య అనేది పరుగు పందెం లాంటిదన్నారు. ఈ పరుగు పందెంలో ప్రథమ, ద్వితీయ స్థానం ఉండవని ఎంత వేగంగా పరిగెత్తుతావు, ఎంత దూరం పరిగెత్తుతావు అనేది మాత్రమే ఉంటుందన్నారు. ఆదిత్యలో చేరిన అధిక శాతం విద్యార్థులు పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారేనన్నారు. వారి లక్ష్యం మంచి కార్పొరేట్ ఉద్యోగం అయితే, ఆ కలల సాకారానికి ఆదిత్య సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. ఆదిత్యలో గత సంవత్సరం విద్యార్థులు సాధించిన ఉద్యోగాల గురించి వివరించారు. రూ.4 లక్షల వార్షిక వేతనంతో మొదలు రూ.19 లక్షల అత్యధిక వార్షిక వేతనం గల సుమారు 2,600 ఉద్యోగాలను విద్యార్థులు సాధించారని తెలిపారు. ఆంగ్లంపై పట్టు సాధించాలని, ఇంజనీరింగ్ సెమిస్టర్ విధానంలో జరుగుతుంది కావున 75శాతం అటెండెన్స్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, డాక్టర్ డోలా సంజయ్, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, విభాగాధిపతులు డాక్టర్ సెల్వమలార్, డాక్టర్ జి.చిన్నారావు, ఆదిత్య టెక్నికల్ హబ్ సిఇఒ బాబ్జి నీలం పాల్గొన్నారు. సుమారు 1000 మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు రచయిత డాక్టర్ కెవిఎస్‌జి.మురళీకృష్ణ ప్రసంగం ఎంతగానో ఆకట్టుకుంది.


మాట్లాడుతున్న సతీష్‌రెడ్డి

యానాం వార్తలు


శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ అశోక్

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - యానాం

యానాంలో పలు అభివృద్ధి పనులకు యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ మంగళవారం శంకుస్థాపన చేశారు. గోపాల్ నగర్‌లోని డ్రైన్ చానల్ వాల్, రోడ్డు నిర్మాణం, కనకాల పేట ఇండోర్ స్టేడియం క్రికెట్ నెట్ ప్రాక్టీస్ గ్రౌండ్ ఏర్పాటుకు ఎంఎల్ఎ గొల్లపల్లి, పరిపాలనాధికారి మునుస్వామి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంఎల్ఎ జాతీయ క్రీడా దినోత్సవంలో పాల్గొన్నారు. విద్యార్థులకు రెయిన్ కోట్లు పంపిణీ చేశారు. కాసేపు వాలీబాల్ ఆడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రగాశం, ప్రజాపనులశాఖ ఇఇ వీరెల్లం తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితులకు పరిహారం అందజేత

ప్రజాశక్తి - యానాం

తాళ్లరేవు బైపాస్ రోడ్‌లో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఆక్సిజ్ కంపెనీ మంగళవారం నష్టపరిహారం అందించింది. తొమ్మిది మంది కుటుంబ బాలకు సంబంధించి ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షలు చొప్పున చెక్కులను కంపెనీ ప్రతినిధులు అందించారు. ఒక్కో కుటుంబానికి రూ.5.50లక్షలను కంపెనీ ప్రకటించగా రూ.3లక్షలు చొప్పున అందించారు. మిగిలిన రూ.2.50 లక్షలను బ్యాంకు ఖాతలకు జమచేస్తామని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. నష్టపరిహారం అందేవిధంగా కృషి చేసిన యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌కు బాధిత కుటుంబాలు ధన్యవాదాలు తెలిపాయి.


చెక్కు అందిస్తున్న సంస్థ ప్రతినిధులు


ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్‌పి తదితరులు

నేడు జగ్గంపేటకు సిఎం జగన్ రాక

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

జగ్గంపేట నియోజకవర్గ ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు కుమార్తె వివాహాన్ని పురస్కరించుకుని బుధవారం సిఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామానికి వస్తున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ చంటిబాబు మాట్లాడుతూ తన కుమార్తె పద్మశ్రీఅన్నపూర్ణ వివాహం ఈనెల 30న జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సిఎం జగన్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ ఏర్పాట్లను కలెక్టర్, ఎస్‌పిలు పర్యవేఇంచారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపిపి తోట రవి, జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు, నాయకులు జనపరెడ్డి బాబు, కుంచే రాజా ఉన్నారు.


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న యనమల రామకృష్ణుడు

రానున్న ఎన్నికల్లో టిడిపిదే గెలుపు

ప్రజాశక్తి కాకినాడరూరల్

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిదే గెలుపు అని శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు యనమల రామకృష్ణుడు, పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. కాకినాడ జిల్లాలో జోన్-2 టిడిపి నాయకుల విస్తత స్థాయి సమావేశంలో పాల్గొనేందుకు సెప్టెంబర్ 2న చంద్రబాబు రానున్నారు. ఈ సమావేశం నిర్వహణకోసం మంగళవారం స్థానిక తిమ్మాపురం అక్కా ఎంఎస్ఎన్ క్యాంపస్ ఎదురుగా ఉన్న మీసాల రాజు ఖాళీ స్థలంలో జోన్-2 సభకు వారు భూమిపూజ నిర్వహించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపునకు చేపట్టే వ్యూహాలను చంద్రబాబు ఈ సభలో దిశానిర్దేశం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి, నాయకులు పిల్లి సత్యనారాయణ, పెంకే శ్రీనివాసబాబా, మీసాల రాజు, ఏసుదాసు పాల్గొన్నారు.

'చంద్రబాబుతోనే సంక్షేమ పాలన'

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా ప్రజా సంక్షేమ పాలన కావాలన్నా టిడిపితోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు అన్నారు. పార్టీ చేపట్టిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంపై టిడిపి కార్యాలయంంలో మంగళవారం వనమాడి అధ్యక్షతన కాకినాడ సిటీ నియోజకవర్గ విస్తత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. 1నుంచి అక్టోబర్ 15వరక జరిగే ఈ కార్యక్రమంపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ సిటీ నియోజకవర్గ పరిశీలకులు నాగిడి నాగేశ్వరరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంథాలయం ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

పోలీస్ వెల్ఫేర్ పాత జిల్లా పోలీస్ కార్యాలయం ప్రాంగణంలో గ్రంథాలయాన్ని ఎస్‌పి ఎస్.సతీష్‌కుమార్ మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పోలీసు సంక్షేమంలో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది పిల్లలు పోటీ పరీక్షల నిమిత్తం తర్ఫీదు పొందేందుకు వివిధ సబ్జెక్టులకు సంబంధించిన పాఠ్యపుస్తకాంశాలను, పోటీ పరీక్షలకు సంబంధించిన వివిధ పుస్తకాలను ఈ గ్రంథాలయంలో అందుబాటులో ఉంచామన్నారు. వీటినిపూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని పిల్లలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి ఎఆర్‌బి.సత్యనారాయణ, సెబ్ అడిషనల్ ఎస్‌పి ప్రేమ్‌కాజల్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


గ్రంథాలయంలో పుస్తకాలను పరిశీలిస్తున్న ఎస్‌పి

షాపుల అద్దె పెంపుదలపై కౌన్సిల్‌లో రగడ

ప్రజాశక్తి - పెద్దాపురం

మున్సిపల్ షాపుల అద్దె పెంపుదల అంశాన్ని కౌన్సిల్‌లో చర్చించకుండా మళ్లీ ఎజెండాలో ఎలా పెట్టారని పలువురు కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులను నిలదీశారు. చైర్మన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన మంగళవారం జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో కౌన్సిలర్లు ఆరేళ్ల వీరరాఘవ, విడదాసరి రాజా, త్సలికి సత్యభాస్కరరావు మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితులలో వ్యాపారాలు సక్రమంగా జరగక మున్సిపల్ షాపుల లీజు దారులు అవస్థలు పడుతున్నారన్నారు. ఈ తరుణంలో అద్దె పెంచుతూ గత నెల కౌన్సిల్ ఎజెండాలో పెట్టినప్పుడే ఈ అంశాన్ని వాయిదా వేశామన్నారు. మళ్లీ ఈ నెలలో కౌన్సిల్‌కు తెలీకుండా ఈ అంశాన్ని ఎందుకు ప్రవేశపెట్టారని అధికారులను నిలదీశారు. కౌన్సిల్ మాటకు విలువ లేకపోతే కౌన్సిల్ ఎజెండాలో అంశాలు పెట్టవద్దని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై కమిషనర్ సురేంద్ర వివరణ ఇస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు, రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ విలువలు, నిబంధనల ఆధారంగా నూతన అద్దెలను పెంచుతూ ఈ జెండాలో అంశాలను పెట్టామన్నారు. దీనిపై కౌన్సిల్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ అంశానికి సంబంధించిన 2, 3 అంశాలను వ్యతిరేకించారు. దీంతో ఈ అంశాలను వాయిదా వేశారు. కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్ మాట్లాడుతూ కౌన్సిలర్ల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వానికి తెలియజేసి న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ అభివృద్ధి పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ డిఇఇ ఆదినారాయణరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదురాజు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయిప్రసాద్, కనకాల మహాలక్ష్మి, కౌన్సిలర్లు, కో- ఆప్షన్స్ సభ్యులు పాల్గొన్నారు.


అధికారులను నిలదీస్తున్న కౌన్సిలర్లు

'జగనన్న తోడు'తో వ్యాపారులకు రుణాలు

హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

రాష్ట్రంలో చిరు వ్యాపారులకు జగనన్న తోడు పథకం ద్వారా వత్తిడి లేని రుణాలు అందిస్తున్నట్టు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, వైసిపి పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు అన్నారు. సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలోని 400 మంది చిరు వ్యాపారులకు రూ.40 లక్షలు రుణాలను ఆయన మంగళవారం అందించారు. స్థానిక లయన్స్ క్లబ్ భవనంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో చిన్న రుణం పొందాలన్నా బ్యాంకుల చుట్టూ, మధ్యవర్తుల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. బ్యాంక్ రుణాలు అందకపోతే వారపు పద్దు వడ్డీ వ్యాపారులు ఆశ్రయించాల్సి వచ్చేదన్నారు. ఫలితంగా తీవ్రమైన ఒత్తిడి ఉండేదన్నారు. చిన్న వ్యాపారుల ఇబ్బందులను గమనించి జగన్ ప్రభుత్వం నేరుగా బ్యాంకులతో మాట్లాడి వారి అవసరాలను తీరుస్తూ అండగా నిలుస్తుందన్నారు. రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంకుల వద్ద నమ్మకాన్ని సంపాదించు కుంటే భవిష్యత్‌లో మరింత ఎక్కువ మొత్తం రుణాలు. పొందే అవకాశం ఉంటుందన్నారు. దీన్ని వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంగిరెడ్డి అరుణ, వైస్ చైర్మన్లు ఊబా జాన్‌మోసెస్, గోకిన సునేత్రా దేవి, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ జె.రామారావు, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.


వ్యాపారులకు చెక్కు అందిస్తున్న దవులూరి దొరబాబు

వాకర్స్ క్లబ్ సేవలు మరువలేనివి

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

క్రీడల పట్ల ఆసక్తి చూపుతున్న విద్యార్థులకు వాకర్స్ క్లబ్ అందిస్తున్న సేవలు మరువలేనివని ఉప్పాడ కొత్తపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం అన్నారు. ప్రపంచ క్రీడా దినోత్సవం సందర్భంగా మంగళవారం ఇటీవల కాకినాడ స్పోర్ట్స్ క్లబ్‌లో నిర్వహించిన హాకీ ఆటలో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాలలో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వాకర్స్ క్లబ్ సభ్యుల్నుఉ ఆహ్వానించారు. వాకర్స్ క్లబ్ అధ్యక్షులు కొవ్వూరి విజయను సత్కరించారు. వాకర్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు సిహెచ్.సతీష్ ఇచ్చిన సలహాలు మేరకు రానున్న రోజుల్లో విద్యార్థులకు మరిన్ని ఆట వస్తువులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు బంధన మణికంఠ, జగన్, బొబ్బిలి అర్జున్ కుమార్, స్పోర్ట్స్ అధ్యక్షుడు డానియల్ పలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

డయల్ యువర్ కలెక్టర్ అర్జీలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - కాకినాడ

ప్రజల సమస్యల్ని నేరుగా తెలుసుకునేందుకు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని ప్రతి మంగళవారం నిర్వహిస్తున్నామని, ఫోను ద్వారా తెలియజేసిన సమస్యలను ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని కలెక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. 13 మంది నుంచి ఫోన్‌లో వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శు క్లా మాట్లాడారు. సమస్యలను సంబంధిత శాఖలకు పంపించామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ కె.శ్రీధర్‌రెడ్డి, డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీరమణి పాల్గొన్నారు.

నీలపల్లిలో ఘనంగా క్రీడా దినోత్సవం

ప్రజాశక్తి - తాళ్లరేవు

హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని నీలపల్లి హైస్కూల్లో హెచ్ఎం కె.రాధాకృష్ణ అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ కాశి కరుణతో కలిసి ధ్యాన్‌చంద్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేశారు. జాతీయస్థాయి కర్రసాము, కుడో బాక్సింగ్ క్రీడల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు ఇంధన మణిదీప్ పుల్లయ్య, ఎలిపే శశి గోపి వరుణ్, కాటూరి చైతన్య, రేవు శ్రీలక్ష్మిలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ఫోటో: టి ఎల్**

ఓటర్ నమోదుకు 6,652 దరఖాస్తులు

ప్రజాశక్తి - పెద్దాపురం

నియోజకవర్గంలోని 200 పోలింగ్ బూత్‌ల పరిధిలో కొత్తగా ఓటు హక్కు నమోదుకు 6,652 దరఖాస్తులు అందాయని తహశీల్దార్, సహాయ ఎలక్ట్రోరల్ అధికారి జితేంద్ర అన్నారు. మంగళవారం ఆర్‌డిఒ కార్యాలయంలో ఓటర్ లిస్టుల ఇంటింటా సర్వేపై బిఎల్‌ఒలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిపోయిన వారికి సంబంధించి 7,746 దరఖాస్తులు, ఓటరు లిస్టులో మార్పులు, సవరణలకు సంబంధించి 8,473 దరఖాస్తులు,నియోజకవర్గ వెలుపల చిరునామా మార్పు కోసం 8,196 దరఖాస్తులు అందాయన్నారు. వీటిపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన చర్చించారు.

'మిత్ర బృందం' ఆధ్వర్యంలో పాలీన పుట్టినరోజు

ప్రజాశక్తి- కాకినాడ

మిత్ర బందం సేవ సంఘం, చేయూత స్వచ్ఛంద సంస్థ సమక్షంలో అనూసూరి పాలీన 10వ పుట్టిన రోజును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్ర బందం సేవ సంఘం అధ్యక్షులు కాదా రామకృష్ణ మాట్లాడారు. తమ సోదరుడు అనసూరి సువర్ణరాజు, సాయి లక్ష్మి దంపతుల కుమార్తె చిన్నారి అనసూరి పాలీన పుట్టిన రోజును తమ పర్యవేక్షణ లో నిర్వహించడం ఆనంద దాయకమన్నారు. ఇటువంటి సేవ కార్యక్రమాలు మరెన్నో నిర్వహించేందుకు తమ బృందం ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి చిన్నారులకు పంచారు. అనంతరం 40 మంది పిల్లలకు రెండు నెలలకు సరిపడేలా కాస్మెటిక్స్, టవల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ అధ్యక్షులు ఎం.రవి కుమార్, కార్యదర్శి ఎం.ఎ.హలీం, మిత్ర బందం సభ్యులు గణేష్, సుహాష్, నవాజ్, స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక జగన్నాథపురంలో గల రైన్ బో ఆశ్రమంలో కూడా పాలీన పుట్టిన రోజును నిర్వహించారు. 35 మంది పిల్లలకు పాదరక్షలు, వాటర్ టిన్నులు, డోర్ మ్యాట్లు అందించారు. రైన్ బో ఆశ్రమం అధినేత నాగేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.




అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలస్తున్న కేంద్ర బృంధం

పథకాల అమలుపై కేంద్ర బృందం సంతృప్తి

ప్రజాశక్తి - పెదపూడి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుపై ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర బృందం సంతప్తి వ్యక్తం చేసింది. మంగళవారం రామేశ్వరంలో కేంద్ర ప్రత్యేక బృందం పర్యటించింది. రైతు భరోసా కేంద్రం, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్, అంగన్‌వాడి కేంద్రాలు, నాడు-నేడులో అభివృద్ధి చేసిన పాఠశాలలు, జలజీవన్ మిషన్‌లో నిర్మాణం అవుతున్న మంచినీటి పథకాలు, తదితర అభివృద్ధి పనులను బృందం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచ్ కొటికలపూడి చిన్నబాబుని కమిటీ అభినందించింది. ఈ సందర్భంగా సర్పంచ్ చినబాబు మాట్లాడుతూ అనపర్తి ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి సహకారంతోనే రామేశ్వరంలో ఇంతటి అభివృద్ధి సాధ్యమైందన్నారు. ఈ బృందంలో అవిల్ కుమార్, ఆశీమ, అమిత్ బోరా, మనీష శాని, నాకుల్ శర్మ, పవన్ పాండే తదితరులు ఉన్నారు. ఈ బందానికి నోడల్ అధికారి ఎంఎస్ఎన్.రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అచ్చిరాజు, దేవస్థానం కమిటీ చైర్మన్ గంగుమళ్ళ సుబ్రహ్మణ్యం తదితరులు స్వాగతం పలికారు.